క్లుప్తంగా

విద్యార్థులకు రంగోలి పోటీలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి బయో ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగోలీ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు నందిని, సౌమ్య, మనీష, అర్చన, అరుణ బహుమతులు అందుకొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అమీనా ముంతాజ్, శ్రీపాద గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

జడ్చర్ల టౌన్: భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల లేబర్ అడ్డా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం. బాలనాగయ్య, అధ్యక్షుడిగా సుంకసారి నర్సింహులు, కోశాధికారిగా రాత్లావత్ రాములు, కార్యదర్శిగా బాలకృష్ణ, సలహాదారులుగా ముడావత్ లచ్చు, ఉప్పరి సుభాష్, కార్యవర్గ సభ్యులుగా మల్లమ్మ, లక్ష్మి, ఆంజనేయులు, ప్రశాంత్, మహేష్ ఎన్నికయ్యారు.

యువజన కాంగ్రెస్ కార్యవర్గం..

జడ్చర్ల టౌన్: మండల యువజన కాంగ్రెస్ కార్యవర్గాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు వారికి నియామక పత్రాలు అందజేసినట్లు అధ్యక్షుడు రాంప్రసాద్ తెలియజేశారు. గంగాపురం రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిగా దానం హరిబాబు, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, భీమయ్య, ఖాజాపాష, కార్యదర్శిగా శ్రీశైలం, రవినాయక్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్‌నాయక్, రమేష్‌లను నియమించినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



నవాబుపేట: ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కూచూర్‌కి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యురాలు మౌనిక కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కార్యక్రమం జరిగింది. అదేవిధంగా బీఆర్‌ఎస్ నాయకులు మాజీ సైనికుడు యాదయ్య, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు సురేష్, యాదయ్య, సురేష్, జనార్దన్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఎన్‌కౌంటర్లను ఆపాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జవాబుదారీ లేని ఎన్ కౌంటర్లను వెంటనే ఆపాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాదులకు ఏజెంట్లుగా ఉన్న అంబానీ, అదానీలాంటి వారికి దేశ పాలకులు దాసోహం అయ్యారని ఆరోపించారు. పెట్టుబడిదారులు, భూస్వామ్యవర్గాల మెప్పు కోసం ఎన్‌కౌంటర్లు చేయడం తగదన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితిజిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్‌చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలోఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. నాయకులు నాగరాజు, సతీష యాదేశ్, మైబు, మడేలయ్య,నగేష్ బాలకృష్ణ, నర్సిములు, చంద్రయ్య, చందు, రాజేష్, రమేష్, లక్ష్మణ్ తదతరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు ఎప్‌సెట్ కోచింగ్

మహబూబ్‌నగర్ రూరల్: మండల పరిధిలోని కోడూర్ శివారులో గల కస్తూర్బాగాంధీ విద్యార్థినులకు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సోమవారం ఎప్‌సెట్ కోచింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ముఖ్యంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో అత్యుత్తమ బోధన నిర్వహిస్తున్నామని, వినియోగించుకుని మంచి ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యాబోధన కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ బాలుయాదవ్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్లు పద్మ నళిని, శుభలక్ష్మి, సూర్య చైతన్య, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎస్‌ఓలు శంకరమ్మ, మాధవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

నవాబుపేట: మండల పరిధిలోని పోమాల్ సమీపంలో రోడ్డు పక్కనే బావి ప్రమాద భరితంగా ఉంది. గ్రామానికి రావాలంటే అదే ప్రధానమైన మార్గం కావడం.. దానికి తోడు బావి సమీపంలోనే భయంకరమైన మలుపు ఉండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి బావి సేఫ్టీవాల్ నిర్మింపజేయాలని అంటున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని పలు మండల కేంద్రాలు తదితర చోట్లు సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు.

మద్దిగట్లలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు భూత్పూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో చేపట్టిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు విండో అధికారులు వెల్లడించారు. డీసీఓ పద్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై డీఎం ప్రవీణ్, డీటీ నాగరాజు, వెంకటేశ్వర్‌రెడ్డి, దీపికా డయానా, మానిటరింగ్ అధికారి సదత్, విండో కార్యదర్శి రత్నయ్య, ఏఈఓ లక్ష్మి పాల్గొన్నారు.

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దేవరకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కేంద్రం ప్రారంభించినట్లు సీఈఓ శ్రీనివాసులు, ఏఓ రాజేందర్ అగర్వాల్ తెలిపారు. దేవరకద్ర మండలంలో మొత్తం 19 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఐకేపీ కింద 12 కేంద్రాలు, దేవరకద్ర పీఏసీఎస్ కింద 5 కేంద్రాలు, నాగారం పీఏసీఎస్ కింద 2 కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఏ గ్రేడ్ వరిధాన్యం క్వింటాల్‌కు రూ.2,203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,183లకు కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జయలక్ష్మి, ఏఈఓ మౌనిక, వ్యాపారులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



మద్దిగట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు



దేవరకద్ర మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం

వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ నర్సిములు అన్నారు. మండలంలోని శాఖాపూర్, చిన్నమునుగల్‌ఛేడ్, తిమ్మాయిపల్లి, బలీదుపల్లి, వర్నె గ్రామాల్లో సోమవారం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అడ్డాకుల సింగిల్‌విండో వద్ద తహసీల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, ఏఓ శ్రీనివాసులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం సుధీర్‌కుమార్, విండో సీఈఓ వెంకటయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

చిన్నచింతకుంట మండలం అప్పంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్న ప్రారంభించారు. సీఈఓ బషీర్, సిబ్బంది గోవిందరాజు, శివకుమార్, జుబేర్, వినోద్, ఏఈఓ శ్రీజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అప్పంపల్లిలో..



శాఖాపూర్‌లో..

పెండింగ్ జీతాలు చెల్లించండి



దేవరకద్రలో ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

హన్వాడ: పంచాయతీల్లో పనిచేసే కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఆ సంఘం నాయకులు సోమవారం ఎంపీడీఓ యశోదమ్మకు వినతిపత్రం ఇచ్చారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంతకుముందు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బాలకిష్టయ్య, కార్మికులు రాములు, రంగయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, పుల్లప్ప, బుచ్చమ్మ, ఎల్లమ్మ, బాలమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ఇఫ్టూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ ప్రగతీశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలో భాగంగా కార్యక్రమం నిర్వహించినట్లు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సాంబశివుడు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ అమలు చేయాలని ఇంకా పలు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. వివిధ గ్రామాల కార్మికులు వెంకట్‌రాములు, తిరుపతయ్య, నర్సిములు, సత్యన్న, లక్ష్మీ, తిరుపతి, చెన్నయ్య, అంజమ్మ,చిన్నయ్య, వెంకటన్న, బాల్‌రాజుపాల్గొన్నారు.

హమాలీ సంఘం షెడ్ పనులు ఆపేయాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక క్లాక్‌టవర్ సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న హమాలీ సంఘం షెడ్ పనులను వెంటనే ఆపేయాలని బైట్ అల్ ఖైర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహమ్మద్ తఖీయుద్దీన్, కార్యదర్శి వాసెఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏళ్లక్రితం ఇదే ప్రాంతంలో ఇందిరాగాంధీ పార్కు ఉండేదన్నారు. ఆ తర్వాత అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దానిని తొలగించి గడియారంచౌరస్తా చుట్టుపక్కల విశాలంగా రోడ్డును నలువైపులా వెడల్పు చేశారన్నారు. సమీపంలోనే తాళాలు బాగుచేసేవారు, వీధి వ్యాపారులు పండ్ల తోపుడు బండ్లు, చెప్పుల అమ్మకాలు కొనసాగిస్తున్నారన్నారు. అయితే రెండు రోజుల క్రితం అక్కడ హమాలీల అడ్డా కోసం పక్కాగా పిల్లర్లతో షెడ్ పనులు ఆరంభించారన్నారు. దీనివల్ల చుట్టుపక్కల వారికి ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రస్తుతం ఎంపీ ఎన్నికల నియమావళి అమలులో ఉండగా ఎలా నిర్మాణం చేపడతారన్నారు. కాగా, ఘటన స్థలానికి మున్సిపల్ సిబ్బందిని పంపి పనులను ఆపివేయించినా అర గంటలోపే పునః ప్రారంభించారని వారు ఆరోపించారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డిని వివరణ కోరగా ఫిర్యాదు అందిన వెంటనే అక్కడికి తమ సిబ్బందిని పంపి పనులు ఆపివేయించామన్నారు. పునఃప్రారంభించి ఉంటే మరోసారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కుష్టు నిర్మూలనకు ఇంటింటి సర్వే



దేవరకద్రలో పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా అధికారి జరీనాబేగం

దేవరకద్ర: జిల్లాలో కుష్టు నిర్మూలించడానికి ఇంటింటి సర్వే చేశామని జిల్లా అధికారి జరీనా బేగం తెలిపారు. సోమవారం దేవరకద్ర పీహెచ్‌సీలో గుర్తించిన అనుమానితులకు పరీక్షలు చేశారు. కుష్టు రహిత సమాజం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 1,91,860 ఇళ్లను వైద్య సిబ్బంది, ఆశలు 858 మంది, సూపర్ వైజర్‌లు 168 మంది బృందాలుగా సందర్శించినట్లు వివరించారు. 9, 03,413 మందిని పరీక్షించినట్లు వివరించారు. ఇందులో 2,730 మందిని అనుమానితులుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో అనుమానితులకు తగిన వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 6 మందిని రోగులుగా గుర్తించామని ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 49 మంది వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 2023 సంవత్సరానికి గానూ వ్యాధి నయం అయిన వారు 48 మంది ఉన్నారని వివరించారు.

దేవరకద్రలో

పీహెచ్‌సీ పరిధిలో 6,176 ఇళ్లను సందర్శించి 31,248 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో108 మంది అనుమానితులుగా గుర్తించామని తెలిపారు. సోమవారం వారందరికి పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించిన తరువాత అందులో ఎవరికీ వ్యాధి లేదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ పీఎంఓ హన్మంతరావు, శ్రీనివాస్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

అడ్డాకుల: గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా కోరారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఎస్సీ సెల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా హనుమంతు, ఉపాధ్యక్షులుగా దోమ కర్రెన్న, చిన్న రాములు, జోగు నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి రాజు, కార్యదర్శులుగా అంజన్‌కుమార్, భీంరాజ్, సురేష్, కోశాధికారిగా బాలస్వామి, కార్యవర్గ సభ్యులుగా రాజు, వెంకటన్న, భానుచందర్, రాములు, నాగరాజులను ఎంపిక చేసినట్లు మండలాధ్యక్షుడు తోట శ్రీహరి తెలిపారు. అదేవిధంగా గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మునగల రమేష్, ప్రధాన కార్యదర్శిగా మణికుమార్‌లను ఎంపిక చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బంగారయ్య, గోవుల బాలరాజు, నర్సిములు ఉన్నారు.



మాట్లాడుతున్న సాయిబాబా

భూమి కబ్జాపై పోలీసులకు ఫిర్యాదు

నవాబుపేట: తమ దాయాదులు నమ్మించి మోసం చేశారని.. తనకు రావాల్సిన వాటా ఇవ్వకుండా భూమిని కబ్జా చేశారని చాకలపల్లికి చెందిన శివ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మేకల బాలప్ప భూమి 50 ఎకరాలు ఉండగా దాన్ని అందరికీ సమానంగా ఇవ్వకుండ తమ దాయాదులు పట్టా చేసుకుని ఇబ్బంది పెడతున్నారని పోలీసులకు వివరించారు. కేసునమోదు చేసి వెంటనే న్యాయం చేయాలని ఎస్ఐ అభిషేక్‌రెడ్డిని కోరారు.

ఎమ్మెల్యేకు సన్మానం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని గొర్రెల కాపరుల సంఘం నాయకులు సన్మానించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో ఆయనను సంఘం నాయకులు కలిశారు. సమస్యలు పరిష్కరించాలని అధ్యక్షుడు శాంతయ్యయాదవ్ కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్ యాదవ్, చందుయాదవ్, నాచాశ్రీనివాస్ యాదవ్, నర్సింహయాదవ్ పాల్గొన్నారు.

అనుమతి ఇవ్వండి

మహబూబ్‌నగర్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ దుకాణదారుల నుంచి మాంసం వ్యర్థాలను తరలించేందుకు ఎస్సీలకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సఫాయి, కామాటి పనులకు ఎస్సీలను మున్సిపల్ అధికారులు కేటాయించారని అన్నారు. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేని ఎస్సీ నిరుద్యోగులకు అనుమతుతి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నామమాత్రంగా మరమ్మతులు

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి ఆలయానికి వెళ్లే దారిలో బీటీరోడ్లకు ఏర్పడుతున్న గుంతలకు అధికారులు నామమాత్రపు మరమ్మతులు చేపడుతున్నారని ఆయా గ్రామాలవారు ఆరోపిస్తున్నారు. దేవరకద్ర నుంచి ముచ్చింతల మీదుగా.. అదేవిధంగా కౌకుంట్ల, ఆత్మకూర్, అమ్మపూర్‌ల మీదుగా వెళ్లే దారులకు గుంతలు ఏర్పడుతూనే ఉన్నాయని చెబుతున్నారు. దీంతో ఆలయానికి వచ్చే వాహనదారులకు గుంతల రోడ్డుపై తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. గుంతలకు ఐదు నెలలకు ఒకసారి డస్టు పోసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ బి. రాజేశ్వర్‌గౌడ్ జన్మదిన దిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ పార్టీ ఆధ్వర్యంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. క్రిష్టియన్‌కాలనీ పార్టీ యూత్ నాయకులు మురళి, టింకు, రాజు, క్లెమెంట్ కేక్ కట్ చేయించారు. బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మాజీ సర్పంచ్ బి. శ్రీకాంత్‌గౌడ్, వి. శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రామలింగేశ్వరుడి జాతర

అడ్డాకుల: కందూర్ రామలింగేశ్వర స్వామి జాతర కొనసాగుతోంది. గత నెల 26న స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియడంతో దేవాలయం వద్ద జాతర మొదలైంది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. కోనేరులో స్నానాలు చేసి స్వామి వారికి అ భిషేకాలు చేస్తున్నారు. ఆలయ ఆవరణలో వివిధ రకాలు దుకాణాలు వెలిశాయి. ఉగాది పండుగ సమీపించే కొద్ది జాతరలో భక్తుల సంఖ్య పెరగనుంది.



అలంకరణలో రామలింగేశ్వరుడు

ఆలయం వద్ద అన్నదానం..

రామలింగేశ్వరాలయం వద్ద ప్రతి సోమవారం భక్తులకు అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆలయ ఆవరణలో అన్నదానం చేసినట్లు ఈఓ రాజేశ్వర శర్మ తెలిపారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

గండీడ్: కొంరెడ్డిపల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పూజారి వెంకటశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఉదయం లింగేశ్వరుడికి అభిషేకం, పుణ్యాహవచనం, మహామంగళ హారతి నిర్వహించారు. అంతకుముందు ధ్వజస్తంభానికి ధాన్యాధివాసం, జలాధివాసం, శయనాధివాసంతో పాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటమ్మ, బోయిని శ్రీనివాస్, వార్డెన్ శ్రీనివాస్, గంటల శ్రీనివాస్, సదాశివ భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

ముగిసిన బొడ్రాయి ఉత్సవాలు

నవాబుపేట: మండల పరిధిలోని దయాపంతులపల్లి గ్రామంలో కొనసాగుతున్న బొడ్రాయి, నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ముగిసినట్లు నిర్వాహకులు చెన్నయ్య, రఘు, గోవర్ధన్, ప్రభాకర్, తిరుపతయ్య తెలిపారు. కాగా చివరి రోజు సోమవారం గ్రామం మొత్తం బోనాల ఊరేగింపు నిర్వహించారు.

విగ్రహ ప్రతిష్ఠకు రూ. 2లక్షలు సాయం..

నవాబుపేట: ఆధ్యాత్మికత గ్రామాల అభివృద్ధికి మూలమని ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దయాపంతులపల్లిలో నిర్వహించిన బొడ్రాయి, నవగ్రహ, శివాలయ దేవత విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తన వంతుగా రూ. 2 లక్షలు సాయం ప్రకటించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, చెన్నయ్య, కృష్ణగౌడ్, మైసమ్మ చైర్మన్ కృష్ణయ్య, ప్రతాప్, గోపాల్‌గౌడ్, తిర్పతయ్య, రఘు, గోవర్ధన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో మహిళల ఊరేగింపు



దయపంతులపల్లిలలో పూజలు చేస్తున్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి

వాసవీమాత ఆలయాల సందర్శన



పెబ్బేర్‌లో పూజలు చేస్తున్న మహిళలు

దేవరకద్ర: ఉమ్మడి జిల్లాలోని వాసవీమాత ఆలయాల సందర్శనలో భాగంగా.. సోమవారం వనపర్తి జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉన్న వాసవీమాత ఆలయాలను ఆర్య వైశ్య సంఘం మహిళలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూర్, మదనాపురం, కొత్తకోట, పెబ్బేర్ తదితర పట్టణాలలోని వాసవీమాత ఆలయాలను సందర్శించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. పెబ్బేర్‌లో మహిళా బృందం సభ్యులను ఘనంగా సన్మానించారు. జిల్లా సంఘం అధ్యక్షురాలు జి. మంజుల, కోశాధికారి కల్వ సరిత, దేవరకద్ర మహిళా సంఘం ప్రతినిధులు శ్రీదేవి, కల్యాణి, సుజాత, వాణిశ్రీ, లావణ్య, శ్రీజ, లక్ష్మీ, భార్గవి, వీణ, భారతి ఉన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

కోయిల్‌కొండ: వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా మండలాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ఆయా గ్రామాలలోని సమస్యలను సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కరించేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వైస్‌ఎంపీపీ పారుపల్లికృష్ణయ్య, ఎంపీడీఓ కాళప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గణేష్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నీటిని పొదుపుగా వినియోగించాలి



మహమ్మదాబాద్‌లో పర్యటిస్తున్న ఎంపీడీఓ దేవన్న

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో నీటి సమస్య రాకుండా చూస్తామని ఎంపీడీఓ దేవన్న పేర్కొన్నారు. సోమవారం ఆయన అధికారుల బృందంతో కలిసి గ్రామంలో పర్యటించారు. కాగా కొంతకాలంగా నీటి సమస్య ఉన్నట్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మద్దిలేటితో కలిసి ఈ సందర్భంగా ఎంపీడీఓ నల్లాలను పరిశీలించారు. గ్రామంలో అవసరం మేరకు నీటిని అందించాలని మిషన్ భగీరథ సిబ్బందికి ఆయన సూచించారు. ప్రస్తుతం నీటి సమస్య ఉన్న నేపథ్యంలో పొదుపుగా వాడుకోవాలని ఆయన స్థానికులకు సూచించారు. గ్రామంలో ట్యాక్సులు పూర్తిస్థాయిలో వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట మిషన్ భగీరథ లైన్‌మెన్ తదితరులు ఉన్నారు.

జాతరలో చలివేంద్రం ఏర్పాటు



కందూర్ జాతరలో చలివేంద్రం

అడ్డాకుల: కందూర్ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద జాతరలో గ్రామానికి చెందిన ఎంపీటీసీ శ్యామలమ్మ కుమారుడు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రమేష్‌గౌడ్ సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో తోకల శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బుచ్చన్నగౌడ్, రాములు, తిరుపతయ్య యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



కౌకుంట్లలో..

దేవరకద్ర: కౌకుంట్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం చలి వేంద్రం ప్రారంభించారు. కోట్ల మాసిరెడ్డి, కోట్ల వెంకట్‌రెడ్డి స్మారకార్థం చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తహసీల్దార్ ఎల్లయ్య, వైఎస్ ఎంపీపీ సుజాత, నిర్వాహకులు కోట్ల రవి, కృష్ణమ్మ, నాయకులు కృష్ణగోపాల్, శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, శివకుమార్, రామకృష్ణ, నరేందర్‌రెడ్డి, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో నాన్‌టీచింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న సత్యనారాయణ అనారోగ్యం కారణంగా ఇటీవలి మరణించారు. ఆయన కుటుంబానికి పీయూ పరిధిలోని కొల్లాపూర్, గద్వాల, వనపర్తి పీజీసెంటర్ యూనివర్సిటీ పీజీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు రూ.69 వేల ఆర్థికసాయం చేశారు. ఈమేరకు సోమవారం సదరు చెక్కును సత్యనారాయణ భార్య నందినికి ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి అందజేశారు. అధ్యాపకులు రవికుమార్, అర్జున్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బషీర్‌అహ్మద్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



చెక్కు అందుకొంటున్న బాధితకుటుంబ సభ్యులు